విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల శనివారం 5 జనవరి 2025 పేజీలు : 5 వెల : 2.00


# తెలంగాణలో కానిస్టేబుళ్లకు ప్రమోషన్లు..జీవో జారీ




**మన వార్త** తెలంగాణ ప్రభుత్వం కానిస్టేబుల్స్ కు సంక్రాంతి కానుక ప్రకటించింది. 1989, 1990 బ్యాచ్ లో ఎంపికైన పోలీస్ కానిస్టేబుల్స్ కు ప్రభుత్వం ప్రమోషన్ కల్పించింది.హైదరాబాద్ రీజియన్లోని 187ఏ ఎస్ ఐ లకు ఎస్ ఐ లు గా ప్రమోషన్ కల్పించింది. ఈ మేరకు డీజీపీ జితేందర్ రెడ్డి ఆదేశాలతో మల్టీ జోన్ -2ఐ జి వి.సత్యనారాయణ ప్రమోషన్లు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు . ప్రీ ప్రమోషనల్ ట్రైనింగ్ పూర్తి చేసిన రోజునే ప్రమోషన్స్ ఇవ్వడంతో సిబ్బందిలో ఆనందోత్సవాలతో సంబరాలు చేసుకుంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.గత బీఆర్ఎస్ సర్కార్ హయాంలో పోలీస్ డిపార్ట్ మెంట్ ను పెద్దగా పట్టించుకోలేదు. కానిస్టేబుళ్ల ప్రమోషన్స్ ను నిర్లక్ష్యం చేసింది. కోర్టుల్లో కేసులున్నాయంటూ ప్రమోషన్లు ఆపేసింది. ఇతర డిపార్టమెంట్లలో తమతో పాటు జాయిన్వారు పెద్ద పొజిషన్లో ఉండగా.. తాము మాత్రం ఎక్కడికక్కడే మిగిలిపోవాల్సివచ్చిందని కానిస్టేబుల్స్ బాధ పడేవారు.ఈ క్రమంలో 187 మందికి ప్రమోషన్ కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వం.

# హుజూరాబాద్ అభివృద్ధికి సహకరిస్తా..



**-పార్టీ విలువలకు ప్రాధాన్యత ఇవ్వండి...**

**-కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్...**

**జమ్మికుంట, జనవరి 10( మన వార్త ప్రతినిధి):** హుజురాబాద్ నియోజకవర్గం కి ఈజీఎస్ నిధుల కింద కేటాయించిన పనులు కాకుండా మరికొన్ని అభివృద్ధి పనులు చేపట్టాలని ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ మరియు బిజెపి జమ్మికుంట మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు శుక్రవారంకేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కరీంనగర్ లోని తన నివాసంలో కలిసి కోరారు.కేంద్ర సహాయ మంత్రి సానుకూలంగా స్పందించి హుజురాబాద్ అభివృద్ధికి అన్ని విదాల సహకరిస్తా ,పార్టీ విలువలకు ప్రాధాన్యత ఇవ్వండని చెప్పినట్లు వారు తెలిపారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం ప్రణాళిక లు చేయాలని అదేవిధంగా స్థానిక సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని అప్పుడే స్థానిక సంస్థలు గెలుపొందే అవకాశం ఉంటుందని చెప్పినట్లు వారు తెలిపారు.

# వరంగల్ జిల్లాలో బైక్ దొంగల ముఠా అరెస్టు




**మన వార్త** వరంగల్ బైక్ దొంగతనాలు చేస్తున్న నలుగురు ముఠాను పోలీసులు పట్టుకున్నారు. సుబేదారి పోలీసు స్టేషన్ లో సీఐ సత్యనారాయణ రెడ్డి, ఏసీపీ దేవేందర్ వివరాలు వెల్లడించారు. పరకాల మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన ముస్కుల అఖిల్ (23), ముస్కుల అభిరాం(19),ముస్కుల సిద్దార్థ (20)ముస్కుల మధుసూదన్(22) అనే నలుగురు హనుమకొండ లోని మచిలీబజార్ ఉంటూ వివిధ కాలేజీల్లో చదువుతున్నారు. ఉదయం కాలేజీకి వెళుతూ రాత్రి సమయంలో బైక్ లు దొంగతనం చేస్తున్నారు. సుబేదారి ఎస్సై గాలిబ్ తన సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా నలుగురు నిందితులు పట్టుబడగా.. దొంగతనాలు చేస్తున్నట్లు ఒప్పుకున్నారు.

# భక్తి శ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి




**మన వార్త** ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయాలకు భక్తులు పోటెత్తారు. కరీంనగర్, ధర్మపురి, కొండగట్టు, వేములవాడతో పాటు ఆయా ప్రధాన పట్టణాల్లో ఉత్తర ద్వార దర్శనం ద్వారా స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు.ఈ సందర్భంగా అన్ని వైష్ణవాలయాల్లో భక్తులు కిటకిటలాడారు.ఉదయం నుంచే ఆయా ఆలయాల వద్ద సందడి నెలకొంది.

# కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి ఆగ్రహం..



**మన వార్త** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలెక్టర్లతో భేటీ గంటకు పైగా కొనసాగుతుంది. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీపై అధికారులతో చర్చిస్తున్నారు.ఈ సందర్భంగా.. సీఎం రేవంత్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలపై సీఎం సీరియస్ అయ్యారు. ప్రభుత్వం డైట్ ఛార్జీలు, కాస్మోటిక్ ఛార్జీలు పెంచినా ఇలాంటి ఘటనలు జరగడం ప్రభుత్వంకు చెడ్డపేరు తెస్తున్నాయని సీఎం అన్నారు. కలెక్టర్లు విజిట్ చేయకపోవడమే ఇలాంటి ఘటనలకు కారణం అవుతున్నాయని తెలిపారు. ఇక నుంచి ప్రతీ వారం ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలో కలెక్టర్లు విజిట్ చేసి రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించారు.మరోవైపు.. సంక్షేమ పథకాలు చివరి లబ్ధిదారుల వరకు చేరాలని కలెక్టర్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ప్రభుత్వం అనుకున్న లక్ష్యం నెరవేర్చే బాధ్యత కలెక్టర్లదేనన్నారు. ప్రభుత్వంకు మంచి పేరు రావాలన్నా.. చెడ్డపేరు రావాలన్నా.. కలెక్టర్ల పనితీరు పైనే ఆధారపడి ఉందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారుల ఎంపికలో అత్యంత పారదర్శకంగా జరగాలి.. కొంతమంది కలెక్టర్లు అసలు ఫీల్డ్ విజిట్ చేయడం లేదని సీఎం చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వేను కూడా సరిగ్గా మానిటర్ చేయలేదు.. అలా అలసత్వంతో ఉన్న కలెక్టర్లపై వేటు తప్పదని హెచ్చరించారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని ముఖ్యమంత్రి తెలిపారు.

# కొత్తకొండ జాతరకు వేళాయే..




**మన వార్త** కోరిన వరాలిచ్చే కోరమీసాల రాయుడు కొత్తకొండ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి.మకర సంక్రాంతి సందర్భంగా శుక్రవారం సాయంత్రం భద్రకాళి సమేతా వీరభద్రుడి కల్యాణ ఘట్టంతో ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఉత్తర తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివస్తుంటారు. దాదాపు పది రోజులపాటు కనుల పండువగా ఉత్సవాలు జరుగుతాయి. స్వామివారి కల్యాణ మహోత్సవానికి సమర్పించే పుస్తె మెట్టెల నుంచి జాతర సమయంలో ఊరేగించే బండ్ల రథాల దాకా ఒక్కో దానికి ఒక్కో ప్రత్యేకత ఉంది.ఈ జాతరకు తెలుగు రాష్ట్రాలలో నుండే కాక వివిధ రాష్ట్రాల నుండి సైతం భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకుని, వారి మొక్కులను చెల్లించుకుంటారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


# తెలంగాణలో తీవ్రమౌతున్న చలి

## 4 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ



**మన వార్త** తెలంగాణలో చలి గాలులు ప్రతాపం పెరుగుతోంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్కు పడిపోతున్నాయి. సంక్రాంతి వరకూ చలి తీవ్రత తగ్గే సూచనలు కన్పించడం లేదు.ముఖ్యంగా ఆరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ. హైదరాబాద్లో కూడా కనిష్ట ఉష్ణోగ్రత అంతకంతకూ తగ్గుతోంది.తెలంగాణలో చలిగాలుల తీవ్రత పెరుగుతోంది. ఉత్తర భారతం నుంచి వీస్తున్న చలిగాలులు తెలంగాణపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. కొన్ని జిల్లాల్లో అయితే పగటి ఉష్ణోగ్రతలు కనిష్టంగా సింగిల్ డిజిట్కు చేరాయి. అదిలాబాద్ జిల్లాలో కనిష్ట ఉష్ణోగ్రత 6.7 డిగ్రీలకు చేరింది. మరోవైపు మహబూబ్ నగర్ జిల్లాలో గరిష్ట ఉష్ణోగ్రత కేవలం 17.1 డిగ్రీలే నమోదైంది. హైదరాబాద్ సహా తెలంగాణ వ్యాప్తంగా చలిగాలులు వీస్తున్నాయి. బయటకు రావాలంటే గజగజ వణికిపోతున్నారు. ఓ వైపు హెచ్ఎంపీవీ వైరస్ భయపెడుతున్న క్రమంలో చలి తీవ్రత పెరుగుతుండటం ఆందోళన కల్గిస్తోంది. శ్వాస సంబంధిత వ్యాధులతో బాధపడేవాళ్లు, చిన్నారులు బయటకు రాకుండా ఉండాలని సూచిస్తున్నారు.తెలంగాణలోని పలు జిల్లాల్లో కనీస ఉష్ణోగ్రతలు పడిపోతుండటంతో నాలుగు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది ఐఎండీ. రానున్న వారం రోజులు అదిలాబాద్, కొమురం భీమ్, మంచిర్యాల, నిర్మల్ జిల్లాల్లో చలితీవ్రత పెరగనుంది. నల్గొండల 16 డిగ్రీలు, ఖమ్మంలో 16, హయత్ నగర్లో 14, హైదరాబాద్లో 13.6 డిగ్రీలు, హకీమ్ పేట్లో 13.3 డిగ్రీలు, నిజామాబాద్లో 13.4 డిగ్రీలు, భద్రాచలంలో 16.5 డిగ్రీలు హన్మకొండలో 11.5 డిగ్రీలు, మెదక్లో 11.3 డిగ్రీలు, రామగుండంలో 10.6 డిగ్రీలు, రాజేంద్రనగర్లో 10.5 డిగ్రీలు నమోదు కాగా పఠాన్ చెరువులో అత్యల్పంగా 9.6 డిగ్రీలు నమోదైంది.

## ప్రభుత్వ ఉద్యోగుల వయస్సు పెంచాలనిప్రతిపాదనను ఉపసంహరించుకోవాలి




**-డివైఎఫ్ఐ భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా కమిటీ డిమాండ్....**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 10( మన వార్త ప్రతినిధి జక్కుల సంపత్ కుమార్ )**

రాష్ట్ర ప్రభుత్వం యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని,ప్రభుత్వ ఉద్యోగుల పదవి విరమణ వయస్సు పెంచాలనే ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని. డివైఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ డిమాండ్ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా యువతకి యూత్ డిక్లరేషన్ పేరుతో 5 హామీలను ఇవ్వడం జరిగిందనీ వాటిని అమలు చేయాలి అని డీ వై ఎఫ్ ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లిక్కీ బాలరాజు, కాలంగి హరిక్రిష్ణ డిమాండ్ చేశారు స్థానిక కొత్తగూడెం పట్టణ లో ఉన్న లైబ్రరీ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ ప్రతి సంవత్సరం 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని ,జాబ్ క్యాలెండర్ ద్వారా నియమకాలు చేపడతామని ,నిరుద్యోగ భృతి 4000 రూ,,లు ఇస్తామని,యూత్ కమిషన్ ఏర్పాటు చెస్తామని చెప్పింది.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయినది.కానీ ఇప్పటి వరకు యూత్ డిక్లరేషన్ హామీలనుఅమలుచేయలేదు.జాబ్ క్యాలెండర్ ప్రకటించారే తప్ప దాని ప్రకారం అమలు చేయడం లేదు.ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఎదురు చూస్తున్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని,అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల పదవి విరమణ వయస్సు పెంచాలనే ప్రతిపాదన చేస్తుంది.దీంతో రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు రాకుండా తీవ్రమైన అన్యాయం జరుగుతది.గత 10 ఏండ్ల నుండి నిరుద్యోగ యువత ఉద్యోగాలకై ప్రిపేర్ అవుతున్నారు.కావున రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల ప్రభుత్వ పదవి విరమణ వయస్సును పెంచాలనే ప్రతిపాదన ను ఉపసంహరించుకోవాలని,నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డివైఎఫ్ఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటి గా డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు ..ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బి వీరభద్రం , జిల్లా నాయకు ఉగం కోటేశ్వరరావు , సుమన్, శ్రవణ్, మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు .

## అక్రమ మద్యం కేసులో అంతరాష్ట్ర నిందితుడు అరెస్టు



**జహీరాబాద్, జనవరి 10 (మన వార్త ):** అక్రమ మద్యం కేసులో తప్పించుకు తిరుగుతున్న అంతరాష్ట్ర నిందితున్ని అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు జహీరాబాద్ ఎక్సైజ్ శాఖ పోలీసులు ఓ ప్రకటనలో తెలిపారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ధార్ జిల్లాకు చెందిన ఆరీఫ్ ఖాన్ తండ్రి అబ్దుల్ రెహమాన్ అనే వ్యక్తి అంతరాష్ట్ర స్థాయిలో మద్యం స్మగ్లింగ్ చేస్తున్నాడని, ఆయా రాష్ట్రాలలో అక్రమంగా మద్యం అమ్మకాలు చేస్తున్నాడని ఎక్సైజ్ పోలీసులు పేర్కొన్నారు. మద్యం స్మగ్లర్ ఆరిఫ్ ఖాన్ పై జహీరాబాద్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో 2014-15 సంవత్సరంలో కేసు నమోదు అయ్యి ఉందన్నారు. ఐదు సంవత్సరాలుగా నాన్ బెయిలబుల్ వారెంట్ జారి అయ్యిందని, నిందితుడు న్యాయస్థానానికి హాజరుకాకుండా తప్పించుకు తిరుగుతున్నాడన్నారు. ఆరీఫ్ ను అరెస్టు చేసేందుకు రాష్ట్ర ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి ఆదేశాల మేరకు, ఉమ్మడి మెదక్ జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ హరికిషన్ ఆదేశాలు జారీ చేశారన్నారు. అంతర్రాష్ట్ర మద్యం స్మగ్లర్ను ను పట్టుకునేందుకు జహీరాబాద్ ఎక్సైజ్ శ్రీనివాస్ రెడ్డి, ప్రత్యేకంగా ఎస్ఐ రమేష్ ను, హనుమంతు లను నియమించినట్లు తెలిపారు. నమ్మదగ సమాచారం మేరకు నిందితుడు గోవాలో ఉన్నట్టు తెలుసుకొని ప్రత్యేక బృందాలుగా వెళ్లి అరెస్టు చేశారన్నారు. అనంతరం నిందితున్ని జహీరాబాద్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

## పోలీసు సేవల ఫీడ్బ్యాక్ కోసం క్యూఆర్ కోడ్



**-క్యూఆర్ కోడ్ ఆఫ్ సిటిజెన్ పోస్టర్లను జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో ఏర్పాటు చేయాలి ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 10 ( మన వార్త ప్రతినిధి జక్కుల సంపత్ కుమార్ )**పోలీసుల పనితీరు,పోలీసులపై ప్రజల్లో ఉన్న అభిప్రాయాలను తెలుసుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పోలీసు శాఖ రూపొందించిన క్యూఆర్ కోడ్ ఆఫ్ సిటిజెన్ పోస్టర్లను జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లు,సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాలు మరియు సబ్ డివిజన్ పోలీస్ అధికారుల కార్యాలయాల్లో ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఈ రోజు పోలీస్ అధికారులకు ఆదేశాలను జారీ చేస్తున్నట్లు ఒక ప్రకటనలో వెల్లడించారు.వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల ఎస్పీలతో గురువారం జరిగిన సమావేశంలో రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ ఐపిఎస్ గారు క్యూఆర్ కోడ్ ఆఫ్ సిటిజెన్ పోస్టర్లను లాంఛనంగా ప్రారంభించారు.బాధితుల తమ సమస్యలను తెలుపుకునేందుకు,పోలీస్‌స్టేషన్లకు వెళ్లిన అనంతరం పోలీసు సిబ్బంది వ్యవహరించిన తీరు,ఫిర్యాదులు మొదలు పాస్‌పోర్ట్ వేరిఫికేషన్,ఈ -చలాన్,ఎఫ్ఐఆర్ మరియు ఇతర సేవల గురించి పోలీస్ సిబ్బందిపై ప్రజలకు ఉన్న అభిప్రాయాలను సేకరించేందుకు ఈ క్యూఆర్ కోడ్ ను అందుబాటులోకి తీసుకొని రావడం జరిగిందని,ఈ పోస్టర్లు జిల్లా ఎస్పీ కార్యాలయంతో పాటు అన్ని పోలీస్ స్టేషన్లు,సర్కిల్ ఇన్స్పెక్టర్,డిఎస్పీ కార్యాలయల్లో స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ తెలియజేసారు.అన్ని పోలీస్ స్టేషన్లలో అందుబాటులో వుండే క్యూఆర్ కోడ్ ఆఫ్ సిటిజెన్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోని పోలీసు వారి పనితీరుపై వారి సలహాలు,సూచనలు అందించాలని ఈ సందర్భంగా కోరారు.

## రాజన్న సేవలో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



**వేములవాడ జనవరి 10 (మన వార్త ప్రతినిధిదెబ్బట్టి ప్రవీణ్ )**దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు ఈవో వినోద్ రెడ్డి,అర్చకులు స్వాగతం పలికారు. స్వామివారి దర్శనానంతరం అద్దాల మండపంలో అర్చకులు వేద పండితులు ఆశీర్వదించగా స్థానిక ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లడ్డూ ప్రసాదం అందజేశారు.

## తిరుపతిలో తొక్కిసలాట బాధాకరం..



**-మృతుల కుటుంబాలకు సానుభూతి..**

**-ఇలాంటి ఘటనలు జరగకుండా ఏపీ ప్రభుత్వం, టిటిడి ప్రత్యేక చర్యలు లితీసుకోవాలి..**

**-కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు తీవ్ర దిగ్భ్రాంతి**

**కరీంనగర్ జనవరి 10 ( మన వార్త ప్రతినిధిదెబ్బట్టి ప్రవీణ్ )**శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల కోసం తిరుపతిలోని విష్ణు నివాసం దగ్గర బుధవారం జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు మృతి చెందడం బాధాకరమని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు జరగకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, టిటిడి బోర్డు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. శుక్రవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ బాధితులను ఏపీ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. తొక్కి సలాటలో గాయపడ్డ క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. తొక్కిసలాటలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. తిరుపతికి లక్షలాది మంది భక్తులు నిత్యం వస్తుంటారని, వారు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అధికారులు ఎప్పటికప్పుడు ప్రత్యేక పర్యవేక్షణ జరపాలని సూచించారు. ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటే ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా ఉంటాయని పేర్కొన్నారు.మృతి చెందిన బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికీ కోటి రూపాయల సహాయం అందించాలని ఏపీ ప్రభుత్వాన్ని కోరారు. తొక్కిసలాట ఘటన తో తీవ్ర ఆవేదనకు గురయ్యానని రాజేందర్ రావు పేర్కొన్నారు. భగవంతుడి దర్శనం కోసం వచ్చిన భక్తులు మృతి చెందడం దురదృష్టకరమన్నారు.క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు రాజేందర్ రావు పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## కాటిరేవుల(ఎడ్ల పండగ మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ జనవరి 10 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**వేములవాడ పట్టణంలోని మహాలక్ష్మి వీధిలోని రేణుక ఎల్లమ్మ వద్ద మహాలక్ష్మి రైతు మిత్ర సంగం ఆధ్వర్యంలో నిర్వహించిన కాటిరేవుల మహోత్సవంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.. ఈ సందర్భంగా రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం ఎడ్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.. వారు మాట్లాడుతూ అనాదిగా వస్తున్న కాటిరేవుల పండగను నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు.. రైతులు ఎడ్లను పశుసంపదను తమ ఆస్తిగా భావిస్తారని తెలిపారు.. వ్యవసాయానికి సహాయం చేసే ఎడ్లను దైవంగా భావించి నేడు వాటికి ప్రత్యేక పూజలు చేస్తారని అన్నారు.. తాత ముత్తాతల నుంచి వస్తున్న ఆనవాయితీని కొనసాగించడం పట్ల సంఘ సభ్యులు అభినందించారు.దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు ఈవో వినోద్ రెడ్డి,అర్చకులు స్వాగతం పలికారు. స్వామివారి దర్శనానంతరం అద్దాల మండపంలో అర్చకులు వేద పండితులు ఆశీర్వదించగా స్థానిక ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లడ్డూ ప్రసాదం అందజేశారు.

## కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం



**జహీరాబాద్, జనవరి 10 (మన వార్తా):** జహీరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో కందుల కొనుగోలు కేంద్రాన్ని ఏయంసి చైర్మన్ సాయిచరణ్, వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి లు ప్రారంభించారు. రైతులు కందుల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని, దళారులను ఆశ్రయించి మోసపోవద్దని ప్రభుత్వ మద్దతు ధరకు మార్కెట్ లో కందులను కోనుగోలు చెస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సెక్రటరీ శ్రీనివాస్, సిబ్బంది, ఏయంసి డైరెక్టర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఆర్ ఎమ్ బ్రైట్ పీస్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు



**-చిన్ననాటి ఆటలను శ్రేణులను ప్రదర్శించారు..**

**హుజూర్ నగర్ జనవరి 10 మనవార్త**

హుజూర్ నగర్ పట్టణం లోని స్థానిక ఎస్ ఆర్ ఎమ్ బ్రైట్ బీస్ స్కూల్ నందు సంక్రాంతి సదర్భముగా పిల్లల తల్లులకు మరియు పిల్లల కోసం పాఠశాల ప్రాంగణంలో ప్రత్యేక కార్యక్రమలు నిర్వహించబడ్డాయి. తల్లుల కోసం నిర్వహించిబడిన ఆటలు పాటలు ఉప్పలకుప్ప, చెమ్మా చెక్క, గోటిళ్ళు, గోలికాయలు, సంధ్య గొబ్బమ్మ ఇవి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమానికి తల్లులంతా ఉత్సాహంగా హాజరై పిల్లలతో కలిసి తమ చిన్ననాటి శ్రేణులను ప్రదసించారు.మాతృమూర్తులకు మరియు పిల్లలకు మధ్య సాన్నిహిత్యాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం పిల్లల తల్లి తండ్రులు మాట్లాడుతూ ఇలాటి కార్యక్రమంలు మాకు చిన్నతనాన్ని గుర్తుచేస్తున్నాయి అని అన్నారు. ఈ ఆటలలో పాఠశాల లో సంక్రాంతి వాతావరణం నెలకొన్నది. ఈ కార్యక్రమంలో ఆటలలో పాటలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సంబరాల్లో పాఠశాల కరస్పాండెంట్ కేశినేని శ్రీదేవి విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొనినారు.

## అనారోగ్యంతో ఉన్న వ్యక్తికి ఆర్థిక సహాయం



**లక్షెటిపేట డిసెంబర్ 10(మన వార్త రిపోర్టర్ మధు చారి )**మున్సిపాలిటీ పరిధిలోని ఇటిక్యాల కు చెందిన నిరుపేద గోపతి రామ్ కిషన్ ఇటీవల యాక్సిడెంట్ లో కాలు మరియు వెన్నుపూస విరగడం జరిగినది ఈ విషయం తెలుసుకున్న లక్షెట్టిపేట శ్రీ శివ సాయి గణేష్ సేవ సమితి అధ్యక్షులు శ్రీ పాటిబండ్ల శ్రీరామమూర్తివారు స్పందించి వారి కమిటీ సభ్యులను పంపించి అతనికి 1500 రూపాయల కిరాణం మరియు 1500 రూపాయలు నగదు అందజేయడం జరిగినది కార్యక్రమానికి సూరం వైష్ణవి ప్రకాష్ దంపతుల కుమార్తె స్వీటీ జన్మదిన సందర్భంగా వారు వెయ్యి రూపాయలు అందజేశారు మిగతా 2000 రూపాయలు సమితి నుండి అందించడం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పాటిబండ్ల ప్రసన్న ,నార్ల సుమతమ్మ, పాలకుర్తి లావణ్య ,సూరం వైష్ణవి స్వీటీ, నరేందుల ప్రభాకర్ ,పెట్టెం తిరుపతి, గూడూర్ వినోద్ శర్మ ,జైన శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వానికేతన్ హై స్కూల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు..



**ఇల్లంతకుంట జనవరి: 10 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు )**

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వాణి నికేతన్ హైస్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి.పాఠశాల ఆవరణలో భోగి మంటలు వేశారు.విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి అంటేనే నూతన క్రాంతి అని,మూడు రోజుల పాటు జరుపుకునే పండుగ అన్నారు.రైతులు తాము పండించిన ధాన్యం ఇళ్లకు చేరుతుందని పేర్కొన్నారు.ప్రతి ఇంటి ముందు రంగ వల్లులు వేసి జరుపుకునే గొప్ప పండుగ సంక్రాంతి అన్నారు.కార్యక్రమంలో ప్రిన్సిపల్ తూముకుంట శ్రీనిధి,ఉపాధ్యాయులు శ్రీనివాస్,సంతోష్,రాజు,రమేష్,తిరుపతి,రాజు,శోభ,సుమంగళి,కళ్యాణి,రేఖ,లావణ్య,సునంద,ఉష,రేణుక,జలజ,మౌనిక,స్వాతి,శాంత,పద్మ,షమీమా,మహాలక్ష్మి లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి..



**ఇల్లంతకుంట జనవరి: 10 (మనవార్త ప్రతినిధి బొంగోని రాజు)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల సీనియర్ పాత్రికేయులు,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు,మన తెలంగాణ రిపోర్టర్ మారుపాక అనిల్ కుమార్ కుమారుడు శ్రీవాత్సవ రామ్ మొదటి జన్మదిన వేడుకల్లో మానకొండూరు నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన ఎస్సై తిరుపతి



**సైదాపూర్ :-జనవరి 10(మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)** నిషేధిత చైనా మాంజాను మండలంలో వినియోగించినట్లయితే కఠిన చర్యలు ఉంటాయని సైదాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ తిరుపతి తెలియజేశారు . సైదాపూర్ మండలంలో దుకాణం లలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలకి చైనా మాంజా వల్ల కలిగే అనర్థాల గురించి ఆయన వివరించారు. సంక్రాంతి సందర్భంగా గాలిపటాల్లో వినియోగించే దారాలు సాధారణమైనవి ఉండాలని, నిషేధిత మాంజాలు వాడొద్దని ఆయన తెలియజేశారు. సింథటిక్ , నైలాన్ దారాలు వాడితే పర్యావరణానికి, అటు పక్షులకి అలాగే మానవులకు హాని కలిగిస్తాయని తెలిపారు మండలంలో ఎవరైనా మాంజాను వినియోగించినట్లయితే 100 కి ఫోన్ చేసి తెలియజేయాలని ఎస్సై తిరుపతి తెలిపారు.

## పుల్ల ఫ్యామిలిస్ అధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు



**కమాలాపూర్ జనవరి 10 (మనవార్త ప్రతినిధి కళ్యాణ్)** కమాలాపూర్ మండల కేంద్రంలో పుల్ల ఫ్యామిలిస్ అధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటిలు నిర్వహించారు పోటిలలో పాల్గొన్న విజేతలకు పి ఎన్ మూర్తి క్లాత్ స్టోర్ వాళ్ళు బహుమతులు అందచేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అథిదిగ కమలాపూర్ సీఐ హరిక్రిష్ణ విజేతలను ప్రకటించి బహుమతులను అందచేశారు ముగ్గుల పోటిల్లో ప్రథమ బహుమతి నందికోండ అనుష ఉప్పల్ రూ పదివేల పట్టు చీర రెండొవ బహుమతి పుల్ల హేమలత కమాలాపూర్ ఐదువేల పట్టుచీర మూడవ బహుమతి మౌటం లావణ్య కమాలాపుర్ మూడువేల పట్టుచీరలను గెలుపోందారు మరియు పది మందికి కన్సోలేషన్ బహుమతులుగ ఐదువందల నూతపదహారు రూపాయాల చీరలను బహుమతులుగా అందజేశారు ఈ పోటిలలో పాల్గోన్నా ప్రతి ఒక్కరికి టిఫిన్ బాక్సులు అందజేశారు ఈ కార్యక్రమం లో పుల్ల ఫ్యామిలిస్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు డాక్టర్ పుల్ల శ్రీనివాస్ పుల్ల కోమురయ్య రిటైడ్ ఏ ఏస్పి పుల్ల సంజీవ రావు పుల్ల సుధాకర్ పుల్ల యెసెబ్ పుల్ల సంజీవ్ పుల్ల శ్రీనివాస్ పుల్ల వినోద్ కుమార్ పుల్ల శోభన్ బాబు డాక్టర్ పుల్ల కుమార్ పుల్ల నవీన్ పుల్ల రాజేష్ పుల్ల శ్రీకాంత్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జడ్.పి.హెచ్.ఎస్ బూరుగుపల్లి గ్రామంలో విజ్ఞాన ప్రదర్శన




**గజ్వేల్ జనవరి 10(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బూరుగుపల్లి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టి వై ఆర్ ఫౌండేషన్ మరియు విజ్ఞాన దర్శిని కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టి వై ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ప్రముఖ న్యాయవాది టి. రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ద్వారా గజ్వేల్ పట్టణ ప్రభుత్వ పాఠశాలలకు గ్రంథాలయ పుస్తకాలు మరియు బీరువాలు అందిస్తున్నామని అన్నారు. వీటి ద్వారా పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగ జరుగుతుందన్నారు. అనంతరం విజ్ఞాన దర్శిని రాష్ట్ర అధ్యక్షులు రమేష్ సమాజంలో జరుగుతున్న మూఢనమ్మకాలు ఆచారాలు వాటిని నిర్మూలించుటకు పలు విజ్ఞాన ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేసి విద్యార్థులను చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో టి వై ఆర్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ విజయలక్ష్మి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు టి. సత్యనారాయణ, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, అర్జున్, అబ్దుల్ రఫీక్, కవిత, ప్రసన్నలక్ష్మి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వైకుంఠ ముక్కోటి ఏకాదశి సందర్భంగా రాజన్నను దర్శించుకున్న ప్రభుత్వ విప్



**వేములవాడ జనవరి 10 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** వైకుంఠ ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని వేకువజామునే దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం స్వామివారి పల్లకి సేవ పెద్ద సేవలో పాల్గొని తరించారు. వైకుంఠ ముక్కోటి ఏకాదశి మహోత్సవ విశిష్టత ప్రవచన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి సందర్భంగా దేశవ్యాప్తంగా అన్ని ఆలయాల్లో ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని భక్తులు దర్శించుకుంటున్నారు.. ధనుర్మాసంలో సూర్యుడు ధనస్సు లోకి ప్రవేశించిన సమయంలో వచ్చిన ఏకాదశిని వైకుంఠ ఏకాదశి చేరుకోవడం జరుగుతుందని అన్నారు.. భక్తిశ్రద్ధలతో స్వామివారిని ఈ రోజు కొలవడం వలన పుణ్యఫలాలు లభిస్తాయని తెలిపారు.. ఈ పర్వదినం సందర్భంగా లోక కళ్యాణం జరగాలని ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.

## సంక్రాంతి ముగ్గుల పోటీలో విజయం సాధించిన మహిళలకు బహుమతులు ప్రధానం...



**సైదాపూర్: -జనవరి 10 (మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సైదాపూర్ మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం రోజు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మండలంలోని 36 మంది మహిళలు పాల్గొని తమ ప్రతిభను కనపరిచగ , గెలుపొందిన ఐదుగురు మహిళలలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ దొంత సుధాకర్ పాల్గొని మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అంటేనే ముగ్గుల పోటీలు, పతంగుల పండుగ అని , ఆడపడుచులందరూ ఉదయం తమ వాకిల్లు శుభ్రం చేసి ముగ్గులు వేసి వీధులను అందంగా ముస్తాబు చేస్తారని వారు కొనియాడారు . ఎన్ని పనులున్న సంక్రాంతి ముగ్గుల పోటీలో పాల్గొనడం ఆనందదాయకమని సుధాకర్ చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో దూలం మంజుల,ఏపీఎం కుమారస్వామి, ఎంపీడీఓ భూక్యా యాదగిరి, ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ ఐ ప్రదీప్, మరియు గ్రామంలోని పెద్దలు , మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**-ముఖ్యఅతిథిగా పాల్గొని ఆట ప్రారంభించిన 21 వ వార్డు కౌన్సిలర్ నరాల శేఖర్...**

**-క్రీడాకారులు అందరికీ శుభాకాంక్షలు తెలిపిన పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు గిన్నెల శ్రీనివాస్ చారి...**

**వేములవాడ జనవరి 10 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** వేములవాడ పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం రోజున వేములవాడ పట్టణ 21వ వార్డ్ కౌన్సిలర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి క్రికెట్ టోర్నమెంట్ను టాస్ వేసి ఆట ప్రారంభించారు. అలాగే వారు మాట్లాడుతూ క్రీడలు శారీరక మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయని అన్నారు. అలాగే ఆటలో పాల్గొంటున్న క్రీడాకారులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే వేములవాడ పట్టణ స్వర్ణకార సంఘ అధ్యక్షులు గిన్నెల శ్రీనివాసచారి మాట్లాడుతూ ముందుగా క్రీడాకారులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి క్రికెట్ టోర్నమెంట్ కు మీ వెంట మేము ఉన్నామని సహకరించిన పట్టణ స్వర్ణకార స్పాన్సర్ లందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ స్వర్ణకార అధ్యక్షులు గిన్నెల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కత్రోజు వెంకటేష్, కట్ట రమేష్ రంగు శ్రీనివాస్, చిలుముల అరుణ్, శ్రీరామోజు శివకుమార్, పొలాస సంతోష్, కనపర్తి కిరణ్, ఎర్రోజు మహేష్, తిప్పర్తి రాజేష్, తిప్పర్తి మహేష్ ,చిలుముల రాకేష్, పొలాస కృష్ణ, ఇందూరి సుమన్ , పొలాస సత్యనారాయణ, కత్రోజు శ్రీకాంత్ కనపర్తి మంగేష్, గజ్జల హనుమయ చారి, ఎర్రోజు నరసింహ చారి, గజ్జల శ్రీనివాస్, కనపర్తి హనుమాన్లు, చిలుముల రఘు, కందుకూరి ప్రసాద్, తిప్పర్తి శ్రీధర్, శ్రీరామోజు సంతోష్, గిన్నెల సత్యం సహకరించిన స్పాన్సర్లకు పట్టణ స్వర్ణకార సభ్యులందరికీ అధ్యక్షులు గిన్నెల శ్రీనివాస చారి ధన్యవాదాలు తెలిపారు.

## ఎదురుగట్ల గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు..



**వేములవాడ, జనవరి 10 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు స్వామివారి దర్శనాన్ని కల్పించారు. ఈ సందర్భంగా ఎదురుగట్ల గ్రామ ప్రజలు పెద్దలు తో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి కూడా తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణమంతా గోవింద నామాలతో మారుమోగుతుంది.

## బీసీ సాధికారత ఉప కార్యాలయం వేములవాడలో ఏర్పాటుకు తీర్మానం

## మీడియా సమావేశంలో డాక్టర్ కొండ దేవయ్య, పొలాస నరేందర్ ప్రకటన



**వేములవాడ జనవరి 10 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ అధ్యక్షతన వేములవాడ మున్నూరు కాపు సంఘ భవనంలో జిల్లా అధ్యక్షులు మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర వ్యాప్తంగా సమావేశాలు విస్తృతంగా ఏర్పాటు చేయవలసిన అవసరం వుందని రాష్ట సమావేశలు హైదరాబాదులో ఏర్పాటు చేయడం వలన అందరికీ కుల బాంధవులకు జిల్లా అధ్యక్షులకు ఇబ్బంది కలుగుచున్నది దీనిని దృష్టిలో ఉంచుకొని ఉత్తర తెలంగాణ ప్రాంతీయ ఉప కార్యాలయం వేములవాడలో ఏర్పాటు చేయుటకు నిర్ణయించారు. ఈ తీర్మానము ఏకగ్రీవంగా ఆమోదించడమైనది. ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లా హరిశంకర్, జగిత్యాల జిల్లా గౌరవ అధ్యక్షులు బాజినేని రాజేందర్, సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య, జగిత్యాల జిల్లా అధ్యక్షులు చెదల సత్యనారాయణ, తోట శంకర్ సాయిని పాపన్న రాష్ట్రయూత్ ప్రధాన కార్యదర్శి సత్తినేని శ్రీనివాస్, మరియు కుల బంధువులు తదితరులు పాల్గొని జనవరి 19 తారీక్ ఆదివారం రోజున ఉదయం 11 గంటలకు వేములవాడ పట్టణంలోని తూర్పు మున్నూరు కాపు సంఘ భవనం లో ప్రారంభోత్సవం జిల్లా అధ్యక్షుల చేతుల మీదుగా జరుగును కావున 33 జిల్లా మండల గ్రామ కమిటీ సభ్యులు అందరు హాజరు కావాలని కోరారు. ఆహ్వానించువారు తెలంగాణ మున్నూరుకాపు సంఘం రాష్ట అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లా హరి శంకర్ పటేల్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య పటేల్ పాల్గొన్నారు.

## రాజన్న భక్తుల సౌకర్యార్థం భారీ ఫ్యాన్ ప్రారంభం....



**వేములవాడ జనవరి 10 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి సన్నిధానంలో భక్తుల సౌకర్యార్థం.. ముక్కోటి ఏకాదశి పర్వదినాన భారీ ఫ్యాను ఏర్పాటు చేశారు. శుక్రవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఈవో వినోద్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఆలయంలో ఈ భారీ ఫ్యాన్ ప్రతి ఆకర్షణగా నిలుస్తుందని చెప్పాలి. భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేయడం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రజకులను కించపరిచే వ్యాఖ్యలు చేసిన చిట్టిబాబు దిష్టిబొమ్మ దగ్ధం



**-చిట్టి బాబును అరెస్టు చేయాలని రజకుల డిమాండ్...**

**శంకరపట్నం:-జనవరి10(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** రజకులను కించపరిచే వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ శంకరపట్నం మండలం కేశవపట్నంలో రజక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం త్రిపురవేణి చిట్టిబాబు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఓ ప్రైవేట్ టీవీ ఛానల్లో నిర్వహించిన డిబేట్లో సినీ దర్శకుడు నిర్మాత విశ్లేషకుడు చిట్టిబాబు రజకుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేశారని నిరసిస్తూ కరీంనగర్-వరంగల్ రహదారిపై రాస్తారోకో చేశారు. అనంతరం వెంటనే రజకులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ దిష్టిబొమ్మను దాహనం చేశారు. అలాగే ఆ వ్యాఖ్యలు టెలికాస్ట్ చేసిన ఛానల్ను కూడా దీనికి బాధ్యత వహించి అదే చానల్లో చిట్టిబాబుతో క్షమాపణలు చెప్పించాలని లేనిపక్షంలో రాష్ట్రస్థాయిలో నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అవసరమైతే చిట్టిబాబుపై భౌతిక దాడులు చేసేందుకు కూడా వెనకాడేది లేదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ నాంపెల్లి శంకరయ్య, మండల రజక సంఘం అధ్యక్షులు తాడిచెర్ల తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి కల్లెపెల్లి క్రాంతికుమార్, కోశాధికారి రాసమల్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కల్లెపెల్లి కిరణ్, రాసమల్ల ఎల్లయ్య,ప్రచార కార్యదర్శి నేరెళ్ల సంతోష్, నాంపల్లి వెంకటేష్,చిర్ర సంపత్,నాయకులు కల్లెపెల్లి కనకయ్య,రాసమల్ల సమ్మయ్య,రాచర్ల వెంకటేశం, మునిగంటి ఐలయ్య,ముప్పు కూమార్,పాంద్రాల మహేష్, పావురాల రవి,నాంపెల్లి సతీష్, బిక్షపతి,అంజి తదితరులు పాల్గొన్నారు.

## మన వార్త దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన దాస్యం వినయ్ భాస్కర్



**హనుమకొండ జిల్లా (మనవార్త ప్రతినిధి కొడెపాక (శ్రీకాంత్)జనవరి 10:** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ భద్రకాళి అమ్మవారు, శ్రీ వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలందరు సంతోషంగా ఉండాలని కోరుకుంటూ ప్రజలకు తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలుపారు. మన వార్త దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు అనంతరం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వెలువడే ప్రతి విషయాలను ప్రజలకు చేరవేస్తూ నిత్యం ప్రజల కోసం నిరంతరం ప్రజాసేవలో ప్రజల పక్షానఉండే వారే జర్నలిస్ట్ లు అని అన్నారు. మనవార్త యజమాన్యానికి ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు . ఈ కార్యక్రమంలో మన వార్త రిపోర్టర్ కొడెపాక శ్రీకాంత్ నియోజకవర్గ బిఆర్ఎస్ కోఆర్డినేటర్ పులి రజినీకాంత్, కార్పొరేటర్లు సోదా కిరణ్, మాజీ ఎంపీపీ కొండపాక రఘు,నైమ్,కృష్ణ,వీరు,శ్రీకాంత్, నరేందర్ సందేలా రాజు మాదిగ జర్నలిస్ట్ ఫోరం జిల్లా అధ్యక్షులు రాము తదితరులు పాల్గొన్నారు.

## మన వార్త దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన దాస్యం వినయ్ భాస్కర్

**హనుమకొండ జిల్లా (మనవార్త ప్రతినిధి కొడెపాక (శ్రీకాంత్)జనవరి 10:** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ భద్రకాళి అమ్మవారు, శ్రీ వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలందరు సంతోషంగా ఉండాలని కోరుకుంటూ ప్రజలకు తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలుపారు. మన వార్త దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు అనంతరం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వెలువడే ప్రతి విషయాలను ప్రజలకు చేరవేస్తూ నిత్యం ప్రజల కోసం నిరంతరం ప్రజాసేవలో ప్రజల పక్షానఉండే వారే జర్నలిస్ట్ లు అని అన్నారు. మనవార్త యజమాన్యానికి ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు . ఈ కార్యక్రమంలో మన వార్త రిపోర్టర్ కొడెపాక శ్రీకాంత్ నియోజకవర్గ బిఆర్ఎస్ కోఆర్డినేటర్ పులి రజినీకాంత్, కార్పొరేటర్లు సోదా కిరణ్, మాజీ ఎంపీపీ కొండపాక రఘు,నైమ్,కృష్ణ,వీరు,శ్రీకాంత్, నరేందర్ సందేలా రాజు మాదిగ జర్నలిస్ట్ ఫోరం జిల్లా అధ్యక్షులు రాము తదితరులు పాల్గొన్నారు.

## అనుపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందస్తుసంక్రాంతి సంబరాలు



**వేములవాడ జనవరి 10 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**శుక్రవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగింది. ఈ సంబరాలకు ప్రధానోపాధ్యాయులు శ్రీ జి. విట్టల్ పాల్గొని మన ఆచార సంప్రదాయాలను ప్రాధాన్యత ఇస్తూ వీటిని కొనసాగించడం ఎంతో సంతోషం విద్యార్థులు విద్యార్థులందరూ ఆచార్య సంప్రదాయాలను కొనసాగిస్తూ తమ జీవితాలలో సంక్రాంతి సంబరాలు వెల్లువిర్యాలని మాట్లాడినారు ఈ కార్యక్రమాన్ని తెలుగు ఉపాధ్యాయురాలు శ్రీమతి కత్తి రజిత ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కె కవిత బి రమేష్ ఎస్ దేవేందర్ మానువాడ శంకర్ కామిని రవీందర్ ఏం రమేష్ ఎం లక్ష్మీనారాయణ నికిత ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు విద్యార్థిని విద్యార్థులు రంగవల్లులు వేయడం జరిగింది. బాలురు పతంగులు ఎగరవేయడం జరిగింది.

## వేములవాడ లోని గౌతమ్ మోడల్ స్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**వేములవాడ జనవరి 10 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**వేములవాడలోని గౌతమ్ మోడల్ స్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలను శుక్రవారం నిర్వహించారు. సంబరాల్లో భాగంగా విద్యార్థులు భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను తెలియజేసే విధంగా ముగ్గులు, వివిధ కలాకృతులను తీర్చిదిద్దారు. భోగి మంటలు వేసి, హరిదాసు కీర్తనలతో సం క్రాంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. కరస్పాండెంట్ బూర ఉమ సంక్రాంతి విశిష్టతను విద్యార్థులకు వివరించారు. అధ్యాపకులు, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ హరి కిషన్,ప్రైమరీ ఇంచార్జ్ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు విద్యార్థినులు పాల్గొన్నారు.

## మొలంగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**శంకరపట్నం జనవరి 10(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**శంకరపట్నం మండలం మొలంగూర్ ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు వివిధ రకాల రంగవల్లులు సంక్రాంతి విశేషాన్ని చాటేలా అందుకు సంబంధించిన పలురకాల ముగ్గులు వేశారు. విద్యార్థులు పతంగులు ఎగురవేశారు. తర్వాత నిర్వహించిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కంకనాల నీరజ మాట్లాడుతూ.. సంక్రాంతి శోభ ముందుగానే వచ్చినట్లు ఉందని పాఠశాల విద్యార్థిని విద్యార్థుల భాగస్వామ్యం చూసి ప్రశంసించారు. సంక్రాంతి ప్రాధాన్యతను మరొక్కసారి వివరించారు. శుక్రవారం నిర్వహించిన కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను,ప్రోత్సహించిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. అందరికీ ముందస్తుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## నూర్ బాషా కార్యవర్గంకు ఏఎంసి మాజీ డైరెక్టర్ సన్మానం



**వేములవాడ జనవరి 10 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**వేములవాడ రూరల్ మండలం హన్మాజిపేట నూర్ బాషా సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పీర్ మహమ్మద్ శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నూర్ బాషా సంఘం అధ్యక్షులు మహమ్మద్ హైమద్, క్యాషియర్ గా మహమ్మద్ సాజిద్, గౌరవ అధ్యక్షులు మహమ్మద్ రఫిక్, ఉపాధ్యక్షుడు మహమ్మద్ అజ్జు, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ షెబ్బీర్,సభ్యులు షాదు, అజ్జు, ఇర్ఫాన్, హబీబ్, షారుక్, అజిద్,బాబు,మజీద్, ఇస్తఫా, జావీద్, సమీర్, సల్మాన్, షాదుల్ల, సాదిక్, లతీఫ్, సాజిద్, బాబు, రఫిక్ లు, రజాక్, అన్వర్ ,ఖాజా బాయ్, హెూలీ మహమ్మద్ లు పాల్గొన్నారు.

## కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ లో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు



**వేములవాడ జనవరి 10 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)** వేములవాడ లోని కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్లో ఘనంగా ముందస్తు సంక్రాంతివేడుకలునిర్వహించారుతెలంగాణ సాంస్కృతి సాంప్రదాయల ను ప్రతిబింధించేలా సంక్రాంతి పండుగను నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగావిద్యార్థులకుముగ్గులపోటీలనునిర్వహించారు విద్యార్థులు రంగురంగుల ముగ్గులు వేసి తమ యొక్క ఆనందాన్ని వ్యక్తం చేశారు అలాగే ముగ్గుల పోటీలో గెలిచిన వారికి బహుమతులను అందజేశారు సంక్రాంతి పండగ, భోగి,కనుమ పండగ యొక్క విశిష్టతను ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థం చేయించారు అలాగే స్కూల్ కరస్పాండెంట్ నరాల దేవేందర్, ప్రిన్సిపాల్ దరక్షన్ వసుపియా ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీచర్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతం ప్రజలకు ఉచిత వైద్యం చేయడమే మా లక్ష్యం



**జనవరి 10 మన వార్త ప్రతినిధి.** కన్సల్టెంట్ సర్జన్ డాక్టర్ యశోద కల్వకుర్తి మండలం తర్నికల్ తండాలో మహిత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కల్వకుర్తి వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరంలో దాదాపుగా 252 మందికి వైద్య పరీక్షలు,రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచితంగా వైద్య సేవ చేయడమే మా లక్ష్యం అని కన్సల్టెంట్ సర్జన్ డాక్టర్, యశోద ఎంబీబీఎస్,ఎమ్.ఎస్. డాక్టర్ సురేష్ క్రిటికల్ కేర్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది షేక్ ఏజాస్,కిరణ్ హాస్పిటల్ సిబ్బంది,ప్రేమ్, అజహర్, శివ, నరేష్,కర్ణాకర్, సాయి,హరి, తులసిరామ్, సాయి కృష్ణ, నాను, గీత ,మేరీ, దామిని,గ్రామ మాజీ సర్పంచ్ లు.సోమ్లా నాయక్,ఆర్ రాజు,వార్డు సభ్యులుగుండియా. నాయక్, లక్ష్మణ్ నాయక్, సక్రు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన...



**ఇల్లంతకుంట జనవరి: 10 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం లోని వంతడుపుల గ్రామంలో సైబర్ నేరాలపై అవగాహన ఏర్పాటు. రోజు రోజుకు పెరిగిపోతున్న సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి వుండేందుకే గ్రామాల్లో సమావేశాలను ఏర్పాటు చేసినట్లు ఎస్సై కే శ్రీకాంత్ గౌడ్ అన్నారు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచనల మేరకు మండలంలోని వంతడుపుల గ్రామంలో మీకోసం ప్రోగ్రాం కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా వచ్చిన సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి మాట్లాడుతూ గంజాయి సైబర్ నేరాల మీద యువతకు అవగాహన కల్పించి 18 సంవత్సరాలు నిండిన వారు ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని ట్రాఫిక్ నియమ నిబంధనలపై 100 డయల్ మీద మూఢ నమ్మకాలు పై యువతకు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో విలేజ్ కానిస్టేబుల్ అనిల్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి సందర్భంగా 150మంది పేదలకు, భక్తులకు అన్నప్రసాద వితరణ

### దాతల సహకారంతో 1358 రోజులుగా నిర్విఘ్నంగా అన్నదాన కార్యక్రమం



**వేములవాడ జనవరి 10 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1358 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున ముక్కోటి ఏకాదశి సందర్భంగా రాజన్న ఆలయం వద్ద 150 మంది పేదలకు, భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా హైదరాబాద్ వాస్తవ్యులు మినుకూరి శ్రీకాంత్ రెడ్డి సింధు దంపతులు, వీరి కూతుళ్లు శ్రీనిక, కార్తీక , ఇప్పపూల అంజమ్మ, ఇప్పపూల వినోద్ పద్మ దంపతులు, ఇప్పపూల అజయ్ మమత దంపతులు, శాశ్వత దాతలుగా జువ్వాడి స్నేహాలత వెంకటేశ్వరరావు దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు ఉన్నారని నిత్యాన్నదాన కార్యక్రమా నికి సహకారం అందించా లనుకునే అన్నదాతలు ట్రస్టు సభ్యులను గాని ట్రస్టు ఫోన్ నం 92469 39388 ద్వారా సంప్ర దించాలని ట్రస్టు నిర్వాహ కులు మహేష్ కోరారు. నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, నక్క వేణు, పొలాస రాజేందర్,గుమ్మడి కుమార్, సగ్గు రాహుల్, పిట్టల రాజు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం



**-రాంగ్ సైడ్ డ్రైవింగ్ మీకు ప్రమాదం ఎదురుగా వచ్చే వాహనదారులకు కూడా ప్రమాదం...**

**-గజ్వేల్ సీఐ బి సైదా...**

**గజ్వేల్ జనవరి 10,( మన వార్త ప్రతినిధి జీ మురళి)** రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గజ్వేల్ సీఐ బి సైదా ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ చౌరస్తాలో త్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, సెల్ఫోన్ డ్రైవింగ్ రాంగ్ సైడ్ డ్రైవింగ్ పై వాహనదారులకు ప్రజలకు యువకులకు అవగాహన కల్పించినరు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ ఆదేశానుసారం గజ్వేల్ పట్టణం ఇందిరాపార్కు చౌరస్తాలో వాహనదారులకు ప్రజలకు రాంగ్ సైడ్ డ్రైవింగ్ ప్రమాదకరమని, మోటార్ సైకిల్ వాహనాలు తప్పకుండా హెల్మెట్ ధరించాలని వాహనదారులకు ప్రజలకు అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు వాహన యజమానులు సరదాల గురించి పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగితే కుటుంబం మొత్తం దుఃఖసాగరంలో మునిగిపోతుందని తెలిపారు. సరదా ఎప్పుడు కూడా విషాదంగా మిగల వద్దన్నారు. ప్రతి వాహనదారుడు రవాణా శాఖ ఉత్తర్వుల మేరకు నెంబర్ ప్లేట్ వాహనాలకు బిగించుకోవాలి, తరచుగా నెంబరు ప్లేట్ లేని వాహనాల చోదకులు వేగంగా నడుపుతూ తోటి వాహదారులను, పాదాచారులను, భయభ్రాంతులకు గురిచేస్తున్నందున నంబరు ప్లేట్లులేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించామని తెలిపారు,

## బిజెపి సిద్ధిపేట జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన చెప్యాల వెంకట్ రెడ్డి



**గజ్వేల్ జనవరి 10(మన వార్త ప్రతినిధి జీ మురళి)**సిద్ధిపేట జిల్లా బీజేపీ కార్యాలయంలో గురువారం జరిగిన ఎన్నికల్లో సిద్ధిపేట జిల్లా కౌన్సిల్ సభ్యులుగా గజ్వేల్ పట్టణ చెప్యాల వెంకట్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ బీజేపీని బలోపేతం చేసేందుకు తన శాయశక్తుల కృషి చేస్తానన్నారు. రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి నేతలు అందరితో కలిసి, సమన్వయంతో ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. తనపై నమ్మకంతో ఈ పదవిని కట్టబెట్టి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకత్వానికి, మెదక్ పార్లమెంట్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు, సిద్దిపేట జిల్లా బిజెపి అధ్యక్షులు గంగాడి మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కుడిక్యాల రాములు, గజ్వేల్ పట్టణ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, గజ్వేల్ నియోజకవర్గ సీనియర్ నాయకుల అందరికీ మరియు గజ్వేల్ పట్టణ బిజెపి కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైష్ణవి స్వామి, వెంకటేశ్ చారి, వెన్నెల స్వామి, బాబు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సిద్ధిపేట జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన చెప్యాల వెంకట్ రెడ్డి



**గజ్వేల్ జనవరి 10(మన వార్త ప్రతినిధి జీ మురళి)**సిద్ధిపేట జిల్లా బీజేపీ కార్యాలయంలో గురువారం జరిగిన ఎన్నికల్లో సిద్ధిపేట జిల్లా కౌన్సిల్ సభ్యులుగా గజ్వేల్ పట్టణ చెప్యాల వెంకట్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ బీజేపీని బలోపేతం చేసేందుకు తన శాయశక్తుల కృషి చేస్తానన్నారు. రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి నేతలు అందరితో కలిసి, సమన్వయంతో ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. తనపై నమ్మకంతో ఈ పదవిని కట్టబెట్టి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకత్వానికి, మెదక్ పార్లమెంట్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు, సిద్దిపేట జిల్లా బిజెపి అధ్యక్షులు గంగాడి మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కుడిక్యాల రాములు, గజ్వేల్ పట్టణ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, గజ్వేల్ నియోజకవర్గ సీనియర్ నాయకుల అందరికీ మరియు గజ్వేల్ పట్టణ బిజెపి కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైష్ణవి స్వామి, వెంకటేశ్ చారి, వెన్నెల స్వామి, బాబు తదితరులు పాల్గొన్నారు.

## వల్లంపట్ల కేరళ మోడల్ స్కూల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు..



**ఇల్లంతకుంట జనవరి: 10 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

ఇల్లంతకుంట మండలంలోని వల్లంపట్ల గ్రామంలో కేరళ మోడల్ స్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. పాఠశాల ఆవరణలో భోగి మంటలు వేశారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీరాముల శ్రీధర్ మాట్లాడుతూ సంక్రాంతి అంటేనే నూతన క్రాంతి అని, మూడు రోజుల పాటు జరుపుకునే పండుగ అన్నారు. ప్రతి ఇంటి ముందు రంగ వల్లులు వేసి జరుపుకునే గొప్ప పండుగ సంక్రాంతి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జాన్ థామస్ మీనా మేడం తో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంను తనిఖీ



**ములుగు జనవరి 10 మనవార్త**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు రాయినిగూడెం పరిధిలోని, జంగాలపల్లి గ్రామంలోనీ, ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ కేంద్రాన్ని సందర్శించి, వైద్య సేవలకు వచ్చిన రోగులు, వైద్య సిబ్బందితో మాట్లాడుతూ, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, ఆరోగ్య సూత్రాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రజలను ఆరోగ్యవంతులుగా చేయాలని తెలిపారు. రోగులను ఉద్దేశించి మాట్లాడుతూ మందులతో పాటు, మంచి పోషకాహారమును తీసుకోవాలని దానితోపాటు శారీర శ్రమ చేయాలని అప్పుడే బిపి, షుగర్ లాంటి వ్యాధులు అదుపులో ఉంటాయని తెలిపారు. ఆరోగ్య సిబ్బందితో మాట్లాడుతూ గ్రామంలోని శానిటేషన్ కమిటీ మీటింగ్, అంగన్వాడి సెంటర్లో నిర్వహించే వి హెచ్ యన్ డి సందర్భంగా వచ్చే గర్భిణీ స్త్రీలకు పాలు తల్లులకు పోషకాహారం పై, తల్లిపాలు, వ్యాధి నిరోధక టీకాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నిర్వహించే ఓపి రిజిస్టర్ టీబి, అసంక్రమిక వ్యాధుల రిజిస్టర్ లను, మందుల నిల్వల రిజిస్టర్ లను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డెమో ఇంచార్జ్ సంపత్, ఆరోగ్య కార్యకర్త రమ చికిత్సకు వచ్చిన రోగులు పాల్గొన్నారు.

## కబ్రస్థాన్ కు వీధిలైట్ల ఏర్పాటు చేసిన మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్



**జనవరి 10 మన వార్త ప్రతినిధి.**

కల్వకుర్తి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఉన్న కొత్త కబ్రస్తాన్ లో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని ముస్లిం యువకులు, కబ్రస్తాన్ కమిటీ సభ్యులు కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లగా నిన్న మధ్యాహ్నం ముస్లిం మైనార్టీ నాయకులు శానవాజ్ ఖాన్ తో కలిసి పరిశీలించారు. వెంటనే ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతోఅందుకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ శాఖ అధికారులు స్పందించి విద్యుత్ లైన్ లు పనులు ప్రారంభించారు. గత ఐదు సంవత్సరాలలో కానీ పనిని 24 గంటల్లో పనులు చేయించిన కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి కి, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ కు, మైనార్టీ నాయకులు షానవాజ్ ఖాన్, కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మసూద్ కి ముస్లిం యువకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం యువకులు సలాం, ముక్తాధర్, షారుక్ ఖాన్, చోటు, కాజా, తదితరులు పాల్గొన్నారు.

## తుడి లచ్చన్న పై అభిమానం చాటుకున్న నిరుపేద వికలాంగుడు ఓదెల నరేష్ తుడి లచ్చన్న పుట్టినరోజు సందర్భంగా

## వేములవాడ రాజన్న ఆలయ మెట్లపైన అరటి పండ్ల పంపిణీ చేసిన మధ్యతరగతి వికలాంగుడు ఓదెల నరేష్



**వేములవాడ జనవరి 10 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన ఒక మధ్యతరగతి కుటుంబనికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్ నరేష్ తల్లిదండ్రులు వృద్ధులు అయినా తుడి లచ్చన్న మీద అభిమానం తో శుక్రవారం రోజున వేములవాడ రాజన్న మెట్లపైన తూడి లచ్చన్న మీద ప్రేమాభిమానంతో రోజు అరటిపండ్ల పంపిణీ చేయడం జరిగింది. దాదాపు 75 మందికి పంపిణీ చేసిన నిరుపేద వికలాంగుడు ఓదెల నరేష్ తుడి లచ్చన్న రానున్న రోజుల్లో మంచి స్థాయిలో ఉండాలని ఆ వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారిని మనస్ఫూర్తిగా కోరుకున్న నిరుపేద వికలాంగుడు నరేష్.

## ఆర్బిట్ మరియు జెడి సంస్థ ఘనంగా జరిపిన స్వామి వివేకానంద 162 వ జన్మదిన వేడుకలు



**హసన్ పర్తి జనవరి 10(మనవార్తప్రతినిధి కొడెపాకశ్రీకాంత్):** గ్రేటర్ వరంగల్ మునిపాలిటీలోని 65వ డివిజన్ ఎల్లాపూర్ శివారులో గల ఆర్బిట్ పాఠశాల నందు స్వామి వివేకానంద జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన పాఠశాల కరస్పాండెంట్ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి మరియు జేడీ సంస్థ కోఆర్డినేటర్ శివప్రసాద్. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథి. అంబర్ కిషోర్ జ వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథి. పుప్పాల తిరుమల్ కాజిపేట్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్. గౌరవ అతిథి. గుజ్జారి శ్రీధర్ బాబు. సుమన్ టీవీ సీఈవో కొత్తగూడెం అతిథి. శివ ప్రసాద్ .జేడీ సంస్థ కోఆర్డినేటర్ హనుమకొండ ఆగమన అతిథి. సౌమిత్రి లక్ష్మణ చార్య ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్, రామకృష్ణ సేవా సమితి సభ్యుడు. కన్యాకుమారి ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని వరంగల్ పోలీస్ కమిషనర్. అంబర్ కిషోర్ జాగారు మాట్లాడుతూ వివేకానంద స్వామి మనకు ఇచ్చినటువంటి సందేశాలను గురించి వివరిస్తూ, వివేకానంద స్వామి ప్రపంచ మత మహాసభలకు హాజరై మన భారతదేశం యొక్క గొప్పతనాన్ని ప్రపంచ నలుమూలల ఏ విధంగా చాటి చెప్పాడో, అదేవిధంగా విద్యార్థులు కూడా స్వామి వివేకానంద గారు సందేశాలను పాటిస్తూ , మీరు జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ, మన భారతదేశం యొక్క ప్రతిభను ప్రపంచ నలుమూలల చాటాలని వారిని ఆశీర్వదించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలు, ఉపన్యాస పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని ,విద్యార్థులకు అతిధుల చేతి మీదిగా బహుమతులు అందజేసినట్లు పాఠశాల కరస్పాండెంట్ శ్రీ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి మరియు జేడీ సంస్థ కోఆర్డినేటర్ శివ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులు పాఠశాల వ్యవస్థాపకురాలు శ్రీ చిట్టి రెడ్డి హారిక భగవాన్ రెడ్డి పాఠశాల కరస్పాండెంట్ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి డి . వాసుదేవ రెడ్డి, మధుకర్, కళ్యాణి, సారంగపాణి, వహిదా బేగం, జావిద్ ఖాన్, షర్మిల, రంజిత్ కుమార్, వెంకటేష్, వినయ్, ఇంద్రాణి, రాజ్ కుమార్, రూపా దేవి, రాహుల్ రానా, శ్రీకాంత్, కృష్ణవేణి, శ్వేత, ప్రశాంత్, శ్వేత, ప్రవళిక, రజిత, రాధిక, నవీన్, సాయి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యత ఎరువులపై శిక్షణ...




**ఇల్లంతకుంట జనవరి: 10 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని పొత్తూర్ గ్రామంలో ఐపీఎల్ కంపెనీ లిమిటెడ్ వారు శిక్షణ ఏర్పాటు రైతులకు అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఎరువుల యాజమాన్యం, నాణ్యత ఎరువుల వాడకం పై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐపీఎల్ రాష్ట్ర మేనేజర్ జాఫర్ మక్బూల్, మండల వ్యవసాయ అధికారి సురేష్ రెడ్డి, ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త, కో ఆర్డినేటర్ డా.కె మదన్ మోహన్ రెడ్డి, శాస్త్రవేత్త డా.ఎం రాజేంద్రప్రసాద్, ఐపీఎల్ జిల్లా మేనేజర్ నిఖిల్, గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.

## అస్థి పన్నుల వసూళ్లలో జమ్మికుంట మున్సిపాలిటీ రాష్ట్ర స్థాయిలో ముందంజ



**జమ్మికుంట, జనవరి 10( మన వార్త ప్రతినిధి):**ఆస్తి పన్ను వసూళ్లలో రాష్ట్రంలోనీ మున్సిపాలిటీలలో జమ్మికుంట రాష్ట్ర స్థాయిలో మొదటి వరుస సాధించినందుకు మున్సిపల్ ఛైర్మెన్, వైస్ ఛైర్మన్ పాలక వర్గానికి, మున్సిపాలిటీ ప్రజలకు, పాత్రిక మిత్రులకు మున్సిపల్ కమిషనర్ ముహమ్మద్ అయాజ్ ధన్యవాదాలు తెలిపారు. శనివారం జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్ లతో ప్రత్యేక సమావేశం నిర్వచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మొహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను పన్నుల వసూళ్లలో రాష్ట్రంలో ముందు వరుసలో నిలిచామని ఆయన అన్నారు. నల్ల బిల్లు వసులు లో రాష్ట్రంలో మూడో స్థానం, జూన్ లో వంద శాతం పూర్తి చేసుకొని నాలుగో స్థానములో నిలిచాము. జమ్మికుంట మున్సిపాలిటీలో ఇంకా పన్నులు చెల్లించె వారు ఉన్నారని వచ్చే నెల చివరి వరకు పూర్తిస్థాయిలో పన్నుల వసూళు చేయాలని కమిషనర్ సూచించారు. మార్చి నెల చివరి వరకు వంద శాతం వసులు చేయాలని చెప్పారు. పన్నుల వసూళ్లకు సహకరిస్తున్న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, పాలక వర్గానికి, వైస్రాయ్ మున్సిపల్ అధికారులకు, మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, రెవెన్యూ ఇన్ స్పెక్టర్, భాస్కర్, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు పలువురు పాల్గొన్నారు.

# వైభవంగా ముక్కోటి ఏకాదశి..



**జమ్మికుంట, జనవరి 10( మన వార్త ప్రతినిధి):**సూర్యభగవానుడు ఉత్తరాయణానికి మారే ముందు వచ్చే ధనుర్మాస శుద్ధ ఏకాదశినే వైకుంఠ ఏకాదశి లేదా ముక్కోటి ఏకాదశి అని అంటారు. కోటి జన్మల పాపాలను కొనగోటితో తీసివేసేరోజు, వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని జమ్మికుంట పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో తెల్లవారుజాము నుంచి భక్తులు బారులు తీరారు. వైకుంఠ ద్వారం ద్వారా అంతర్యామి దర్శనం ఇచ్చారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవ మూర్తులను సుందరంగా అలంకరించారు. గోవింద నామస్మరణతో దేవాలయం మారుమోగింది. అదేవిదంగా రామాలయం, గీతామందిరం లో దేవతా మూర్తులు ఉత్తర ద్వార నుంచి భక్తులకు దర్శనమిచ్చారు. దేవాలయాలను సుందరంగా అలంకరించారు. ఉత్తర ద్వారం గుండా భక్తులు దర్శనం చేసుకుని మొక్కులు తీర్చుకున్నారు. అర్చకులు భక్తుల గోత్రనామాల తో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందించారు. భక్తులతో దేవాలయాలు కిటకిటలాడాయి.

# అయ్యప్ప స్వాముల కొరకు ప్రత్యేక రైలు భోగి ఏర్పాటు..



**-కేంద్ర మంత్రి బండి సంజయ్ కు ధన్యవాదాలు తెలిపిన అయ్యప్ప స్వాములు...**

**జమ్మికుంట, జనవరి 10( మన వార్త ప్రతినిధి):**

అయ్యప్ప స్వాముల కొరకు ప్రత్యేక రైలు భోగి ఏర్పాటు చేయడం పట్ల కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కు అయ్యప్ప స్వాములు ధన్యవాదాలు తెలిపారు. జమ్మికుంట పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయం నుండి స్థానిక రైల్వే స్టేషన్ వరకు అయ్యప్ప స్వాములు పాదయాత్రను నిర్వహించారు. అయ్యప్ప స్వామి మాలలు ధరించి 41 రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షను తీసుకొని ప్రతినిత్యం అయ్యప్ప స్వామిని స్మరించుతూ భక్తిపారవశంతో భజన కార్యక్రమాలను, పడిపూజలను నిర్వహించిన అయ్యప్ప స్వాములు ఇరుముడిని కట్టుకొని అయ్యప్ప స్వామి దర్శనం కోసం అయ్యప్ప స్వామి దేవాలయం నుండి పాదయాత్రగా రైల్వే స్టేషన్ వరకు బయలుదేరారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలు అయ్యప్ప స్వాములకు భారీగా స్వాగతం పలికారు. జమ్మికుంట పట్టణం నుండి శబరిమలకు బయలుదేరుతున్న అయ్యప్ప స్వాముల సౌకర్యార్థం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ రైల్వే అధికారులతో ప్రత్యేక చొరవ తీసుకొని ఒక ప్రత్యేకమైనటువంటి భోగిని జమ్మికుంట నుండి ఏర్పాటు చేసి దానిని వరంగల్ లో అటాచ్ చేసే విధంగా మాట్లాడి ఒప్పించి అయ్యప్ప స్వాముల కోరికను మన్నించి వారికోసం భోగిని ఏర్పాటు చేయడం పట్ల గురుస్వాములు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.